క్లుప్తంగా

ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలపై నేడు నిరసన

తుక్కుగూడ: సనాతన ధర్మంపై ఉదయనిధి స్టాలిన్ వాఖ్యలకు నిరసనంగా సోమవారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో ఉదయం 11 గంటలకు బీజేపీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తున్నట్లు ఆపార్టీ మున్సిపల్ అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ప్రశాంతంగా గణేశ్ ఉత్సవాలు జరుపుకోవాలి

మహేశ్వరం సీఐ ముని

కందుకూరు: గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మహేశ్వరం సీఐ ముని సూచించారు. ఆదివారం మహేశ్వరం పీఎస్‌లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. నవరాత్రి ఉత్సవాలు ముగిసే వరకు ఒకరికొకరు సహకరించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు, పీఎస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ ప్రారంభం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

తుర్కయంజాల్: స్వచ్ఛందంగా నిధులను సమీకరించి కమ్యూనిటీ హాల్‌ను నిర్మించడం అభినందనీయమని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం కమ్మగూడలోని 19వ వార్డులో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను స్థానిక కౌన్సిలర్ కవితతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ వాసులు ఐక్యతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ సత్తయ్య, నాయకులు ధన్‌రాజ్ గౌడ్, సంజీవరెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

70వ రోజుకు చేరిన దీక్షలు

తలకొండపల్లి: గట్టుఇప్పలపల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని జేఏసీ నాయకుడు రేణురెడ్డి డిమాండ్ చేశారు. గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండలముగా ప్రకటించాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారానికి 70వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రేణురెడ్డి మాట్లాడుతూ 70 రోజులుగా దీక్ష చేస్తున్నా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు, దామోదర్, రామచంద్రయ్య, చంద్రయ్య, నరసింహ, ఈదమయ్య, మహేశ్, జంగయ్య, బాలయ్య, రాజు, మహేందర్, రాధాకృష్ణ, పవన్, మల్లయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి

వనస్థలిపురం: బ్రాహ్మణ విద్యార్థులు బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ కేవీ రమణాచారి అన్నారు. రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి వనస్థలిపురం గాయత్రి భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఆర్థికంగా వెనుకబడిన 33 మంది బ్రాహ్మణ విద్యార్థులకు చదువుకోసం అసోసియేషన్ సమకూర్చిన ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రాహ్మణులు విధిగా కుల, ఆర్థిక ధ్రువీకరణ పత్రాలను స్థానిక తహసీల్దార్ నుంచి పొందాలని సూచించారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మంగిపతి రావు, అధ్యక్షులు శ్రీధర్‌రావు, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, కోశాధికారి ప్రసాద్, కన్వీనర్ పీవీబీడీ.శర్మ, చంద్రశేఖర్‌రావు, రామకృష్ణ, శ్రీనివాసరావు, శివకుమార్ పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మించాలని నిరసన

దీక్షకు ఆర్ఎస్‌పీ సంఘీభావం



దీక్షలో ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ తదితరులు

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం మేడిగడ్డ తాండ నుంచి శంకరకొండతండా రోడ్డులో ఉన్న కత్వ వాగుపై వెంటనే బ్రిడ్జి నిర్మించాలని మేడిగడ్డతండా గేటు వద్ద మేడిగడతండా, తండా, దయ్యాలబోడుతండా సామాయిపల్లితండా, కేశ్యతండా, శంకరకొండతండాలకు చెందిన పలువురు యువకులు దీక్ష చేపట్టారు. బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరైనా పనులు ఎందుకు చేపట్టడం లేదని వారు ప్రశ్నించారు. బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు కాగా ఏడాది క్రితం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పనులకు శంకుస్థాపన చేశారు. పనులు చేపట్టకపోవడంతో వాగు ప్రవహించిన సమయంలో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో వెంటనే బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ యువకులు దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో స్థానిక నాయకులు మల్లేశ్‌నాయక్, ప్రశాంత్‌నాయక్, కృష్ణనాయక్, జేపీఎల్ నరేశ్‌నాయక్, మహిపాల్, రాజునాయక్, నవీన్‌నాయక్, అంజ్యానాయక్, నందు తదితరులు పాల్గొన్నారు.

పనిచేసే వారికే గుర్తింపు

మంత్రి సబితారెడ్డి



పహాడీషరీఫ్: నియామక పత్రాలు అందజేస్తున్న మంత్రి సబితారెడ్డి

పహాడీషరీఫ్: పార్టీ పటిష్టానికి పనిచేసే ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి అన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని వాదే ముస్తఫా బస్తీకి నుంచి వివిధ పార్టీల నాయకులు ఆదివారం మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి సబితారెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో గెలుపుకోసం ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని సూచించారు. అనంతరం నూతన పదవులకు ఎన్నికైన వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మున్సిపాలిటీ యూత్ వింగ్ అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, సయ్యద్ బదర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు అండగా సీఎం

బడంగ్‌పేట్: ఆర్యవైశ్యులకు అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని మంత్రి సబితారెడ్డి అన్నారు. ఆదివారం ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు నాళ్ల శ్రీనివాస్‌గుప్తా ఆధ్వర్యంలో బడంగ్‌పేట మున్సిపల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మీర్‌పేట కార్పొరేషన్ పరిధిలో కన్యకాపరమేశ్వరి ఆలయానికి భూమి ఇచ్చామన్నారు. ఆర్యవైశ్య విద్యార్థులు విదేశాలకు వెళ్లేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామన్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం బాలాపూర్ మండల అధ్యక్షుడిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీనివాస్‌గుప్తాను ఆమె అభినందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శోభ, ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునఃనిర్మాణానికి భూమిపూజ

కార్పొరేషన్ పరిధిలోని మల్లాపూర్‌లో శివసమేత సీతారామాంజనేయ స్వామి ఆలయ పుఃన నిర్మాణ పనులకు మంత్రి భూమి పూజ చేశారు. ఈ భూమి పూజలో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, బడంగ్‌పేట మేయర్ చిగురింత పారిజాత, టీపీసీసీ ఉపాధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, బీజేపీ నియోజకవర్గం ఇన్‌చార్జి అందెల శ్రీరాములు, కార్పొరేటర్ జెనిగె భారతమ్మ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి, కమిటీ సభ్యులు వెంకటేష్, మహేందర్‌రెడ్డి, మహిపాల్, యాదయ్య, రంగయ్య, చంద్రశేఖర్, కృష్ణ, శ్రీనివాస్, సురేశ్, భాస్కర్, ఈశ్వర్, రవి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే పేదలకు భరోసా

బీఆర్ఎస్‌తోనే ప్రజలకు భరోసా ఉంటుందని... మంత్రి సబితారెడ్డి అన్నారు. ఆదివారం కార్పొరేషన్ పరిధిలోని 29వ డివిజన్ కార్పొరేటర్ పెద్దబావి శోభ ఆధ్వర్యంలో గాంధీనగర్‌కు చెందిన సుమారు 300 మందికి పైగా వడ్డెర సంఘం నాయకులు, ఆటో యూనియన్ కార్యవర్గ సభ్యులు, డ్రైవర్లు, మహిళలు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ సీఎం కేసీఆర్ పేదల గుండెల్లో గూడుకట్టుకున్నారన్నారు. అన్ని కుల సంఘాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తున్నారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో నియోజకవర్గ పరిధిలో ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తున్నామన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దబావి ఆనంద్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్జున్, కార్పొరేటర్లు శ్రీనివాస్‌రెడ్డి, భీమిడి జంగారెడ్డి, ఆటో యూనియర్ గౌరవ అధ్యక్షుడు బంగారు బాబు, అధ్యక్షుడు జైకుమార్, రవియాదవ్, గణేశ్ తదితరులున్నారు.

శ్రావణ శోభ

మీర్‌పేట: డివిజన్ పరిధిలోని శివసాయినగర్‌లో ఆదివారం ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. గౌరీ నీలకంఠేశ్వర సమేత లక్ష్మీగణపతి ఆలయంలో శ్రావణమాస బహుళ ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిచారు. గాయత్రి సేవా సంఘం మీర్‌పేట ఆధ్వర్యంలో సామూహిక లలిత, మహాలక్ష్మి సహస్రనామ కుంకుమార్చన నిర్వహించారు. అదే విధంగా సామూహిక లలితా సహస్రనామ స్తోత్ర పారాయణంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సంతోష్‌రెడ్డి, వెంకటకృష్ణారావు, వెంకటరమణ, గాయత్రిసేవా సంఘం ప్రతినిధులు శ్రీనివాస ప్రసాద్, వంశీకృష్ణ, రామచంద్రరావు, బాపిరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కుంకుమార్చన చేస్తున్న భక్తులు

నూతన కార్యవర్గం ఎన్నిక



ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

వనస్థలిపురం: వనస్థలిపురం ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ సమీపంలోని మజీద్‌లో జరిగిన సమావేశంలో మత పెద్దలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహమ్మద్ నూరుద్దీన్, ఉపాధ్యక్షులుగా షేక్‌బాబు, ముదస్సిర్, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ అర్షద్ అలీఖాన్, కోశాధికారిగా షేక్ అజ్మల్ హుస్సేన్, సంయుక్త కార్యదర్శులుగా మహమ్మద్ జకీర్ హుస్సేన్, మహమ్మద్ రఫీయుద్దీన్, సభ్యులుగా మహమ్మద్ ఉమర్‌ఖాన్, మహమ్మద్ సాకేర్ హుస్సేన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఈ ప్రాంత సమస్యలు, ముస్లింల అభ్యున్నతి కోసం పాటుపడతామన్నారు. ఈ సమావేశంలో సయ్యద్ ఫసియుద్దీన్, అబ్దుల్లాఖాన్, ఫర్ఖుంద అలీఖాన్, హాజీ, రషీద్, ముజబుద్దీన్, అజీత్ పాల్గొన్నారు.

గ్రామ దేవతలకు బోనాలు



పులిమామిడిలో బోనాల ఊరేగింపు

కందుకూరు: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆదివారం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కందుకూరు, కందుకూరు చౌరస్తా, పులిమామిడి, ఆకులమైలారం, కొత్తగూడ, చిప్పలపల్లి, సార్లరావులపల్లి, గుమ్మడవెల్లి, కొలన్‌గూడ, రాచులూరు, బైరాగిగూడ, అన్నోజిగూడ, కటికపల్లి, మహ్మద్‌నగర్, దెబ్బడగూడ, నేదునూరు, సాయిరెడ్డిగూడ, సరస్వతిగూడ తదితర గ్రామాల్లో మైసమ్మ, పోచమ్మ, పోలేరమ్మ, ఎల్లమ్మ, ఈదమ్మ, ఆదిమైసమ్మ, మార్కమ్మ తదితర దేవతలకు మహిళలు ఊరేగింపుగా తరలివెళ్లి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆయా గ్రామాల్లో భక్తులకు అసౌకర్యం కలుగకుండా ప్రజాప్రతినిధులు ఏర్పాట్లు చేశారు.



కొత్తగూడలో అమ్మవారి ఆలయం వద్ద మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు

బీఆర్ఎస్ యువ నాయకుడు కార్తీక్‌రెడ్డి

హుడాకాంప్లెక్స్: రాష్ట్ర ప్రభుత్వం కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని బీఆర్ఎస్ యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన సరూర్‌నగర్ డివిజన్ ముస్లిం మత పెద్దలు, మజీద్ కమిటీ మెంబర్స్, బీఆర్ఎస్ నాయకులను కలిశారు. అనంతరం కార్తీక్‌రెడ్డి మైనార్టీ సెల్ అధ్యక్షుడు సలీంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ యూత్ మాజీ అధ్యక్షుడు లోకసాని కొండల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మహ్మద్ సాధిక్ , మహ్మద్ ఇస్మాయిల్, సలీం, జహీర్, హదర్‌బాషా, రజాక్, ఫయాజ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



కార్తీక్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న సరూర్‌నగర్ యూత్ వింగ్ సభ్యులు

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

హుడాకాంప్లెక్స్: ఉచిత వైద్య శిబిరాలను ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని బీఆర్ఎస్ నాయకుడు గండు ధనంరెడ్డి అన్నారు. ఆదివారం సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని వేంకటేశ్వరకాలనీ రోడ్డు నెం-3లోని కమ్యూనిటీహాల్‌లో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అపోలో ఆస్పత్రి, లిఖిత డయాగ్నోస్టిక్స్, కేర్ ఆస్పత్రి సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్ పరీక్షలతో పాటు కంటి, చెవి, దంత పరీక్షలు, ఈసీజీ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సంయుక్త కార్యదర్శి సప్పిడి గోవర్ధన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సుధాకర్‌చారి, సత్యనారాయణరెడ్డి, యాదగిరిరెడ్డి, ముత్యంరెడ్డి, మురళి, కౌండిన్య, వైద్యులు సరిసజ, ఆదిత్య, విశ్వకాంతి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి రాకుండానే శంకుస్థాపన చేస్తాం

కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ప్రభాకర్‌రెడ్డి

బడంగ్‌పేట్: బీఆర్ఎస్ నాయకులు ప్రొటోకాల్ పాటించకుండా భ్రష్టు పట్టిస్తున్నారని కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రొటోకాల్ వివాదంపై ఆయన ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. మేయర్ పారిజాతను ప్రొటోకాల్ విషయంలో అవమాన పరిచినా ఆమె దుఃఖాన్ని దిగమింగుకుని ప్రజల కోసమే పనిచేస్తున్నారన్నారు. అభివృద్ధి కార్యాక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో మంత్రి రాకముందే టెంకాయ కొడతాం.. ఎవరు అడ్డుకుంటారో చూస్తామని సవాల్ చేశారు. శంకుస్థాపలన దిమ్మెల వెనుక బీఆర్ఎస్ బ్యానర్లు కట్టి కార్పొరేటర్లను అవమాన పరుస్తున్నారన్నారు. 32 డివిజనర్లు ఉన్న కార్పొరేషన్లో కేవలం 15 డివిజన్లకే హెచ్ఎండీఏ నిధులు మల్లిస్తున్నారని ఆరోపించారు. మిగిలిన డివిజన్లను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కార్పొరేటర్లుగా ఓటమి పాలైన నాయకులతో తీర్మాణాలు, మెజర్‌మెంట్లు ఎలా చేయిస్తారని మండిపడ్డారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు రాళ్లగూడెం సంతోషి, బాలు నాయక్, మనోహర్, సుదర్శన్‌రెడ్డి, ఎర్ర జైహింద్, నియోజకవర్గం యూత్ వింగ్ అధ్యక్షుడు బోయపల్లి రాఘువేందర్‌రెడ్డి, అమృతనాయుడు, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

రజక అభివృద్ధి సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమరాజు వెంకటేశ్

కందుకూరు: చాకలి ఐలమ్మ సామాజిక విప్లవకారిని అని రజకాభివృద్ధి సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమరాజు వెంకటేశ్ అన్నారు. ఆదివారం ఆమె వర్ధంతిని రజకాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్, మల్లేశ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని పార్టీలు రజకులకు అసెంబ్లీ టికెట్‌లు కేటాయించాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్రూం ఇళ్లు, పింఛన్లు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌యూవి జిల్లా ప్రధానకార్యదర్శి వినోద్‌చారి, బీజేపీ నాయకులు నరసింహారెడ్డి, ఆటో యూనియన్ అధ్యక్షుడు యాదయ్య, ఆ సంఘంతో పాటు వివిధ సంఘాల నాయకులు బొమ్మరాజు సత్తయ్య, బాలయ్య, కంచల గోపాల్, మల్లగల రాజు, జి.వెంకటేశ్, జి.సత్తయ్య, జి.జంగయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

ఆమె పోరాటం మనకు స్ఫూర్తి

హుడాకాంప్లెక్స్: తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సరూర్‌నగర్‌లోని ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం సరూర్‌నగర్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బేర బాలకిషన్ ముఖ్య అతిథిగా హాజరై ఆమె పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు రేవెల్లి హేమంత్, విక్రం, వెంకటేశ్, ధన్‌రాజ్ పాల్గొన్నారు.



కందుకూరు: ఐలమ్మ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న రజక అభివృద్ధి సంస్థ నాయకులు

తెలంగాణ వీరనారి

తుక్కుగూడ: తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ ఆవరణలో ఉన్న ఆమె విగ్రహానికి రజక సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు, పూలమాల వేసి నివాళి అర్పించారు.



హుడాకాంప్లెక్స్: రజక సంఘం సరూర్‌నగర్ ఆధ్వర్యంలో..



తుక్కుగూడ: ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న శ్రీరాములు యాదవ్ తదితరులు

ఉత్సవాలకు విరాళం

కడ్తాల్: పోచమ్మ బోనాల ఉత్సవాలకు, ఆలయ అభివృద్ధి కోసం రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్- గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు సంయుక్తంగా రూ.40 వేలు ఆర్థికసాయం ప్రకటించారు. ఆదివారం ట్రస్ట్ చైర్మన్‌లు జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్త ఆలయ నిర్వాహకులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. బోనాలను ఐక్యమత్యంతో నిర్వహించుకోవాలని సూచించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ సత్యంయాదవ్, ఉప సర్పంచ్ రామకృష్ణ, మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ, గౌడ సంఘం అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్, నాయకులు నరేందర్‌రెడ్డి, రాములు, శ్రీశైలం, నరేశ్ తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం

కడ్తాల్: మండలంలోని మర్రిపల్లి గ్రామానికి చెందిన వీరయ్య అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ఆదివారం జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్త పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వార రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. పరామర్శించిన వారిలో రైతుబంధు మండల అధ్యక్షుడు జోగు వీరయ్య, సర్పంచ్ భాగ్యమ్మ, ఉప సర్పంచ్ ముత్యాలు, నాయకులు జంగయ్యగౌడ్, రాములు, సుమన్, మల్లేశ్, కిష్టయ్య, శంకరయ్య ఉన్నారు.

వైభవంగా కల్యాణోత్సవం

ఇబ్రహీంపట్నం: భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో ఆదివారం పార్వతీపరమేశ్వరుల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివకుమార్, జిల్లా అధ్యక్షుడు విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి ఆనందప్ప ఆధ్వర్యంలో ఈ కల్యాణాన్ని నిర్వహించారు. ఉత్సవాలకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వరప్ప తదితరులు హాజరయ్యారు.

గాయత్రీనగర్ వాసికి డాక్టరేట్

మీర్‌పేట: కార్పొరేషన్ పరిధిలోని గాయత్రీ నగర్ నివాసి, వీటీ రాయల్ చిట్‌ఫండ్ చైర్మన్ కసిరెడ్డి డాక్టరేట్ పొందారు. సామాజిక సేవా విభాగంలో ఇండో ఇజ్రాయిల్ ఫ్రెండ్‌షిప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమెరికాకు చెందిన డే స్ప్రింగ్ క్రిస్టియన్ యూనివర్సిటీ వారు ఈ డాక్టరేట్‌కు కసిరెడ్డిని ఎంపిక చేశారు. శనివారం రాత్రి నగరంలోని బిర్లా ప్లానిటోరియం భాస్కర ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, సినీనటి, మాజీ ఎమ్మెల్యే జయసుధ ఆయనకు డాక్టరేట్‌ను అందేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. పేదలకు తన వంతు బాధ్యతగా సాయం చేయాలనే ఉద్దేశంతో కొన్నేళ్లుగా వీటీ రాయల్ చిట్ ఫండ్ నుంచి పేద పిల్లల చదువుకు ఫీజులు, పుస్తకాలు అందజేయడం , పేదలకు వైద్యఖర్చులు, చిన్నారులకు ఉచిత గుండె ఆపరేషన్లు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో వారానికి రెండు రోజులు ఆహార పంపిణీ తదితర సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. సేవలను గుర్తించి డాక్టరేట్ ఇవ్వడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు.



కేవీఆర్‌కు డాక్టరేట్ ప్రదానం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, జయసుధ

'అభివృద్ధిని చూసే పార్టీలో చేరుతున్నారు'



అభిమానులు బహూకరించిన కరవాలం చూపుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం: బీఆర్ఎస్ పార్టీ హయాంలో జరుగుతున్న అభివృద్ధి, పార్టీ సిద్ధాంతాలకు ఆకర్శితులై యువత పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో డివిజన్‌కు చెందిన ప్రదీప్, బలరాం వారి మిత్రులు దాదాపు 300 మంది యువకులు శనివారం రాత్రి వనస్థలిపురం కాంప్లెక్స్‌లో జరిగిన సభలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ తన పాలనతో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. నాయకులు ఈశ్వరమ్మ యాదవ్, కుంట్లూరు వెంకటేష్‌గౌడ్, సంజయ్‌కుమార్, మధుగౌడ్, పీవీ.నర్సింహారావు, ఆనంద్‌రాజ్, నవీద్, లత, గడ్డం మల్లేష్, చాపల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పిస్తాం

హస్తినాపురం: డివిజన్ పరిదిలోని అన్ని ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాతనాయక్ అన్నారు. ఆదివారం సూర్యటౌన్‌షిప్ కాలనీలో పర్యటించి కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను కార్పొరేటర్ సుజాతనాయక్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచి పెద్దచేసి పర్యావరణాన్ని పరిరక్షించాలని, అలా చేసినప్పుడే పచ్చదనంతో కాలనీలు కాలుష్యరహితంగా తయారవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అమర్‌నాథ్, ప్రధాన కార్యదర్శి మురళీధర్, టింకు, శివరాజ్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.